కారు బీభత్సం

డివైడర్‌ను దాటి బైక్, బస్సును ఢీ కొట్టిన కారు

కారులో ప్రయాణిస్తున్న యువతీయువకుడి మృతి

ద్విచక్ర వాహనదారుడి పరిస్థితి విషమం

బస్సులో ప్రయాణిస్తున్న వారిలో 8 మందికి గాయాలు

రాజీవ్ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

నుజ్జునుజ్జయిన కారు..

శామీర్‌పేట, జూలై 26 : అతి వేగంతో దూసుకెళ్లిన ఓ కారు బీభత్సం సృష్టించింది. అదుపుతప్పి డివైడర్‌ను దాటి బైక్‌ను, బస్సును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న యువతీయువకుడు అక్కడికక్కడే మృతి చెందారు. బైక్‌పై వెనుక కూర్చున్న వ్యక్తికి తీవ్ర గాయాలై, పరిస్థితి విషమంగా మారింది. బస్సులో ప్రయాణిస్తున్న వారికి ప్రమాదం తృటిలో తప్పింది. రోడ్డు దిగువకు వెళ్లి, ఆగిపోవడంతో 8 మందికి స్వల్ప గాయాలయ్యాయి. మిగితా వారంతా క్షేమంగా బయట పడ్డారు. ఈ ఘటన జీనోమ్ వ్యాలీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాజీవ్ రహదారిపై శుక్రవారం జరిగింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. తిరుమలగిరికి చెందిన మోహన్(26) కుటుంబం సింగాయిపల్లికి ఏడేండ్ల కిందట వచ్చి, స్థిరపడ్డారు. తల్లిదండ్రులు, సోదరుడితో కలిసి ఉంటున్నాడు. మోహన్ గచ్చిబౌలిలోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. శుక్రవారం ఉదయం 6 గంటల సమయంలో బయటికి వెళ్లి వస్తానంటూ ఇంట్లో చెప్పి, ఇన్నోవా కారు తీసుకొని బయలుదేరాడు. మోహన్ పని చేస్తున్న కంపెనీలో మౌలాలీ నివాసి దీపిక(25) కూడా సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నది. వీరు కారులో (ఆమె ఎక్కడ కలిసిన విషయం తెలియదు) రాజీవ్ రహదారి మీదుగా మజీద్‌పూర్ చౌరస్తా దాటి గజ్వేల్ వైపు వెళ్లారు. ఉదయం 8 గంటల సమయంలో అదే దారిలో తిరిగి వస్తుండగా.. లాల్‌గడీమలక్‌పేట అటవీ ప్రాంతం పరిధిలో అతివేగంగా రావడంతో కారు అదుపు తప్పింది. కారు పల్టీలు కొడుతూ డివైడర్‌ను దాటి శామీర్‌పేట నుంచి గజ్వేల్ వైపు వెళ్తున్న బైక్‌ను ఢీ కొట్టింది. అంతటితో ఆగకుండా 40 మంది ఉద్యోగులతో వెళ్తున్న బయోలాజికల్ ఇంజినీరింగ్ బస్సును ఢీ కొట్టింది.

ఈ ప్రమాదంలో ఇన్నోవా కారు పూర్తిగా దెబ్బతిని.. రోడ్డు పక్కకు ఒరిగిపోయింది. మోహన్, దీపిక కారులో నుంచి ఎగిరి పడి, అక్కడికక్కడే మృతి చెందారు. లారెన్స్ కంపెనీలో పనిచేసే శశిధర్, శిబుదాస్ విధుల నిర్వహణకు బైక్‌పై వెళ్తుండగా ప్రమాదం జరిగింది. బైకు వెనుక కూర్చున్న శిబుదాస్ తీవ్రంగా గాయపడ్డాడు.

బస్సుకు తప్పిన పెను ప్రమాదం

బస్సులో ప్రయాణిస్తున్న వారంతా ప్రమాదం నుంచి బయటపడ్డారు. తూంకుంటలోని బయోలాజికల్ ఇంజినీరింగ్‌లో పని చేస్తున్న 40 మంది ఆ బస్సులో ఉన్నారు. కారు బస్సు పైకి దూసుకు వస్తుండటంతో భయాందోళనకు గురైన డ్రైవర్ పక్కకు తప్పించే ప్రయత్నం చేశాడు. అయినా.. కారు వచ్చి బస్సును ఢీ కొట్టింది. దీంతో బస్సు రోడ్డు పక్కకు వెళ్లిపోయి.. ప్రధాన ద్వారం తెరవలేని పరిస్థితి ఏర్పడింది. ఒక్కసారిగా షాక్‌కు గురైన ఉద్యోగులు తేరుకొని, అత్యవసర ద్వారం గుండా బయటికి వచ్చారు. డ్రైవర్‌తో సహా 8 మంది స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఘటనా స్థలానికి చేరుకున్న డీసీపీ కోటిరెడ్డి, ఏసీపీ రాములు, వెంకట్‌రెడ్డి, ట్రాఫిక్ సీఐ హనుమాన్ గౌడ్, జీనోమ్ వ్యాలీ సీఐ యాదగిరి రెండున్నర గంటల పాటు స్తంభించిన ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. క్షతగాత్రులను ఆర్‌వీఎం దవాఖానకు తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. దీపిక కంపెనీకి వెళ్లి విధులు నిర్వహిస్తుండగా, మోహన్ ఇంటి నుంచి పని చేస్తున్నాడు. గురువారం రాత్రి గచ్చిబౌలిలోని సాఫ్ట్‌వేర్ కంపెనీకి వెళ్లిన దీపిక.. ఉదయం మౌలాలీలోని ఇంటికి వచ్చినట్టు తెలిసింది. ఇంటికి వెళ్లిన ఆమె తానే తూంకుంట వరకు వచ్చిందా..? మోహన్ అక్కడికి వెళ్లి తీసుకువచ్చాడా? తెలియరాలేదు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

మోహన్ కుటుంబ పరిస్థితి దయనీయం

తూంకుంట మున్సిపాలిటీ సింగాయిపల్లిలో స్థిరపడిన మోహన్ కుటుంబ పరిస్థితి దయనీయంగా ఉన్నది. మోహన్ తండ్రి శేఖర్ నగరంలో కేబుల్ ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. సోదరుడు గణేశ్‌కు మతిస్థిమితం సరిగాలేక మంచానికి పరిమితమై జీవిస్తున్నాడు. కుటుంబానికి ఆధారంగా ఉన్న మోహన్ మృతి చెందడంతో.. ఆ కుటుంబం అంతులేని విషాదంలో కూరుకుపోయింది.

గుంతలు తప్పించబోయి ప్రమాదం?

రాజీవ్ రహదారిపై కారు అదుపుతప్పిన ప్రాంతంలో రోడ్డు గుంతల మయంగా ఉన్నది. ఈ గుంతలను తప్పించుకునే క్రమంలోనే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో కూడా ఇక్కడ ప్రమాదాలు జరిగినట్టు స్థానికులు తెలిపారు. వేగంగా వెళ్తున్న కారు.. గుంతను తప్పించే క్రమంలో అదుపుతప్పి డివైడర్ పైకి వెళ్లి ఉండవచ్చని భావిస్తున్నారు. గుంతలను సరి చేయడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని పలువురు ఆరోపిస్తున్నారు.

sf | సుందరం హోమ్

నమోదిత కార్యాలయం: నెం. 21, పటుల్లాస్ రోడ్, చెన్నై-600002.
కార్పొరేట్ కార్యాలయం: సుందరం టవర్స్, నెం. 46, వైట్స్ రోడ్, చెన్నై-600014.
శాఖ కార్యాలయం: ఫ్లాట్ నెం.101/1, మొదటి అంతస్తు, ఆక్స్‌ఫర్డ్ ప్లాజా, సరోజిని దేవి రోడ్, సికింద్రాబాద్-500003, టెలిఫోన్. 040-27806002.

స్వాధీనతా ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని అనుబంధం-IV మరియు రూల్ 8(1)తో చదువబడే సెక్షన్ 13(4) క్రింద జారీ చేయబడినది

సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (SARFAESI) యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **రుణగ్రహీత: శ్రీ సంజీవరెడ్డి ఇదుళ్ళ, సహ-రుణగ్రహీత: శ్రీమతి లలిత రెడ్డి ఇద్దులకు** సెక్షన్ 13(2) క్రింద **06.05.2024** తేదీగల **డిమాండ్ నోటీసు**ను జారీచేసి, 23.05.2024న ప్రచురితమైన నోటీసు తేదీ నుండి 60 రోజుల్లోగా 06.05.2024 నాటికి **లోన్ అకౌంట్ నెంబర్: 60011641** క్రింద చెల్లించాల్సిన మరియు నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ.5,49,054/- (ఐదు లక్షల నలభై తొమ్మిది వేల యాభై నాలుగు రూపాయలు మాత్రమే)** + అసలు చెల్లింపు తేదీ వరకు భవిష్యత్ వడ్డీ + వ్యయాలు + ఇతర చార్జీలు కలిపి సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సిందిగా కోరుతున్నారు.

రుణగ్రహీత(లు) పైన తెలిపిన ప్రకారం మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడం చేత, SARFAESI చట్టంలోని రూల్ 8తో చదువబడు సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి అధీకృత అధికారి దిగువ వివరించబడిన ఆస్తిని **24.07.2024**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులోగల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతకు తెలియజేయడమైనది.

సదరు ఆస్తితో ఏవిధమైన లావాదేవీ నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు **24.07.2024** నాటికి **రూ. 5,21,247/- (ఐదు లక్షల ఇరవై ఒక్క వేల రెండు వందల నలభై ఏడు రూపాయలు మాత్రమే)** మరియు అసలు చెల్లింపు తేదీ వరకు భవిష్యత్ వడ్డీ, ఖర్చులు మరియు ఇతర చార్జీలు కలిపి సదరు మొత్తం కొరకు **సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** చార్జ్‌కు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

ఆస్తి షెడ్యూల్: రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ సరూర్‌నగర్ మరియు ఎల్.బి.నగర్ సర్కిల్, GHMC క్రింద, రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ రెవెన్యూ మండలం, మన్సూరాబాద్ గ్రామం, చంద్రపురి కాలనీ రోడ్డు నం.5 వద్ద గల సర్వే నం. 56/బిలో ప్లాట్ నం.లు 16&17 యొక్క 925 చ.గజాలలో 27 చ.గజాలు లేదా 22.57 చ.మీటర్ల అవిభాజ్య వాటా భూమి విస్తీర్ణంతో పాటు 905 చ.అడుగుల (కామన్ ఏరియాలు కలుపుకొని) యొక్క ప్లింత్ ఏరియా కలిగిన **చందన హోమ్స్**లో మునిసిపల్ ఇంటి నం. 3-8-120/501గా అంచనా వేసిన ఐదవ అంతస్తు, ఫ్లాట్ నం. 501 యావత్తు. **మొత్తం భూమి కొరకు సరిహద్దులు:** ఉత్తరం: పొరుగువారి భూమి, దక్షిణం: ప్లాట్ నం.8, తూర్పు: సర్వే నం. 57లో పొరుగువారి భూమి, పడమర: 40అ.వెడల్పు రోడ్. **ఫ్లాట్ కొరకు సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ, దక్షిణం: ఖాళీ, తూర్పు: కారిడార్, & ఖాళీ, పడమర: ఖాళీ, టైటిల్ డీడ్ నం. 7192/2012, SRO సరూర్‌నగర్‌లో ఇది మరింత పూర్తిగా మరియు ప్రత్యేకంగా వివరించబడింది.

సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున,
తేది: 24-07-2024 **అధీకృత అధికారి**

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-325893

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-325883

WATER PROOFING

★Sree Water Proofing: బిల్డింగ్, శ్లాబ్, న్యూ బాత్‌రూమ్, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంపు, క్రాక్ ఫిల్లింగ్, కెమికల్ కోటింగ్ ఎనీ లీకేజ్ బ్రాండెడ్ కెమికల్స్‌తో చేయబడును. 8497946475. NT-326046

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-325884

OLD AGE HOME

★త్రినేత్ర హోంకేర్: వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను, వంట/ఇంటి పని 24 గంటలు చూసుకోవడానికి మీ ఇంటివద్దకే కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. Ph: 7396857799 / 7396753377. NT-325772

PLOT FOR SALE

★వరంగల్ నేషనల్ హైవే ఫేసింగ్ 121 Sq.yds. జస్ట్ 11 లాక్స్ మాత్రమే, నియర్ యాదాద్రి ఆలేర్ మున్సిపాలిటీ, రిసార్ట్ మెంబర్‌షిప్ ఫ్రీ. మోర్ డీటెయిల్స్: 6304274859. NT-339533

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఅవుట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్ట్‌తో 40 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-333829

★అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే AIIMS హాస్పిటల్, బీబీనగర్ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో HMDA Approved మరియు Farm Plots కలవు. Ph: 9885877877. NT-325757

★Premium Residential Villa Plots for Sale Sadashivpet, Bhongiri, Meerkhanpet, Nandi Wanaparty. Call for more Details: 9553147826. NT-325756

★అతి తక్కువ ధరలో జడ్చర్ల Townకి ఆనుకుని 50 ఎకరాల ఫాంల్యాండ్ గుంట 4.50 లక్షలు మాత్రమే. అవకాడ మొక్కలతో ఆదాయం పంచి ఇవ్వబడును. Ph: 7396428222. NT-325754

★క్లియర్ టైటిల్ కలిగిన HMDA & DTCP & RERA అప్రూవ్డ్ కలిగిన ప్లాట్స్ & రిసార్ట్ ప్లాట్స్ కొనుగోలు కస్టమర్స్ గారికి ఇదే మా ఆహ్వానం. 7981217883. NT-339538

★కొండమడుగు నాగినేనిపల్లి విలేజ్ ఎయిమ్స్ నుండి 5 మినిట్స్ జర్నీలో 100 ఫీట్ రోడ్‌కి ఫార్మ్‌ల్యాండ్ & కాటేజెస్ per మంత్ 8 వేలు రెంటల్ ఇన్‌కమ్. 121 Sq.yds., 242 Sq. yds. (మార్కెటింగ్ పర్సన్స్ కావలెను) సంప్రదించండి: 8106173322, 8367482483. NT-339539

★శ్రీశైలం హైవే ఫార్మాసిటీకి అతి దగ్గర కడ్తాల్ దగ్గరలో DTCP అప్రూవ్డ్ వెంచర్‌లో ఓపెన్ ప్లాట్లు కలవు. Ph: 9603849814, 6305680989. NT-326015

★TCS ఆదిభట్ల, బొంగులూరు, కొంగర, తుక్కుగూడ ఏరియాలలో ప్లాట్లు, ల్యాండ్స్ కొనబడును, అమ్మబడును. TCS దగ్గరలో రెంటల్ హాస్టల్ బిల్డింగులు అమ్మబడును. డెవలప్‌మెంట్ సైట్లు కావలెను. SLN Realtors & డెవలపర్స్. Ph: 7569805677. NT-327662

★వరంగల్ హైవే, భువనగిరి బైపాస్ ఆనుకుని వివేరా హోటల్‌కి అతి సమీపంలో HMDA అప్రూవ్డ్ విల్లా ఓపెన్ ప్లాట్స్ కలవు. ఆల్ డెవలప్‌మెంట్స్, Spot రిజిస్ట్రేషన్, Bank Loan available. Ph: 9989032598. NT-3959

★Shankarpally R1 Zone Semi Commercial 2600 Sq.yds per Sq. yard 55000, 40 Feet Road. Ph: 9347768712, 8008007786 NT-98023

LAND FOR SALE

★మన తెలంగాణలో రెండవ హైదరాబాద్‌గా డెవలప్ అవుతున్న వరంగల్ దగ్గరలో కేవలం 15 లక్షలకే 1/2 ఎకరం భూమి ఎర్రచందనం, శ్రీగంధం మొక్కలతో ఇవ్వబడును. Ph: 9177619716. NT-327680

FLAT FOR SALE

★కమర్షియల్ 2BHK, 1129 Sft., వెంకటాద్రి థియేటర్ బ్యాక్ సైడ్, దిల్‌సుఖ్‌నగర్, JNTU నిజాంపేట్ రోడ్‌లో హైటెన్షన్ రోడ్ 2BHK, 1015 Sft., W/F & చైతన్యపురి ఫణిగిరి కాలనీ 2BHK, 980 Sft. Ph: 9550615070. NT-326033

HOUSES AND FLATS

★Independent House for Sale at Banjara Hills, Gated Come. Flat for Sale and Rent at Banjara Hills. 9000755155. NT-326284

WANTED

★Recruitment Special Drive: Part Time/Full Time/Work from Home for Women Entreprenuers, Home Makers, Enterprising Youth. Min. Qual: 10th & Above. Age: 18 & above. Call/Wapp: 7038822751, 9849002972. NT-327695

★ప్రముఖ కార్పొరేట్ కంపెనీలో వర్క్ చేయుటకు టెలికాలర్స్ & అడ్వర్‌టైసింగ్ మేనేజర్స్ కావలెను. Age: 18-35 సం|| Qly: డిగ్రీ, ఫిక్స్ శాలరీ + INCV సంప్ర: 8179721155. NT-326248

★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లీట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు Rs. 25,000* సంపాదించండి!! +91 9324912075 కి కాల్ చేయండి. NT-075

★ప్రముఖ ఆఫీస్‌లో టెలికాలర్స్ కావలెను. Location: దిల్‌సుఖ్‌నగర్, జీ: 10K to 15K, Profile: Tele Sales Timings: 10 to 6. Ph: 9553583379, 9063223394. NT-326049

WANTED

★బడంగ్‌పేట్‌లోని గెస్ట్ హౌస్ కొరకు మహిళ హౌస్ కీపర్ కావలెను. మంచి జీతం ఇవ్వబడును. సంప్ర: 9000044633, 9701829784. NT-331209

CHANGE OF NAME

★I, M.Venkata Lakshmi, W/o. T.V. Srinivas Rao, R/o. Flat No. 105, Kakateeya Apartment, Street No.2, Kakateeya Nagar, Habsiguda, Secbad-500 007, T.S. Changed my name from M.VENKATA LAKSHMI to T.LAXMI NT-332603

★I, Dharma Swetha D/o. Dharma Narsimha Reddy, R/o. Flat No.101, SRR Mythreya Homes, IICT Colony Boduppal Muncipal Corporation, Medipally (M), Medchal Dist., T.S. After my marriage with Nagireddy Mahender Reddy my Surname and my name was changed as Nagireddy Swetha Reddy. NT-331205

★I, Thalabhaktula Satish Kumar R/o Flat No 302, Divya Classic Appartments, Bank Colony, Ramakrishna Puram, Secunderabad 500056 have changed my minor son's name from Thalabhaktula Mohith Kumar to Thalabhaktula Mohit. NT-36556

I, am L. Srinu babu R/o 4-186,Rajarajeswara Nagar, Kondapur, RR Disr., intends to change my son name from Adhar no..277707942216 LAVETI SREE AKSHAR TO **LAVETI AKSHAR SREE CHARAN.** NT-331205

★I Kothakapu Reema W/o. Gummakonda Rajan Reddy R/o. H-no: 3-51 H S Darga, Raidurga, Golconda, Hyd-500008, Telangana have changed my name to Gummakonda Reema. NT-36626

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202
మల్కాజ్‌గిరి, E.C.I.L. : 9182777125
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

చింతపండు వ్యాపారం.. రూ.150 కోట్ల మోసం

వ్యాపారులు, రైతులను మోసం చేసిన చింతపండు వ్యాపారి

బినామీ పేర్లతో ఆస్తుల కొనుగోలు

ఫిర్యాదు స్వీకరించని సరూర్‌నగర్, చాదర్‌ఘాట్ పోలీసులు

బెంగతో ఓ వ్యాపారి మృతి, మంచం పట్టిన పలువురు

ప్రభుత్వం, పోలీసు శాఖ తగిన చర్యలు తీసుకోవాలని బాధితుల వేడుకోలు

మలక్‌పేట, జూలై 26: వ్యాపార అవసరాల పేరుతో రైతులు, వ్యాపారుల నుంచి సుమారు రూ.150 కోట్లు వసూలు చేసిన చింతపండు వ్యాపారి (కమీషన్ ఏజెంట్) పరారయ్యాడు. కమీషన్ ఏజెంట్ చేసిన మోసంతో ఆవేదనకు గురైన ఓ వ్యాపారి బెంగతో మృతి చెందాడు. చాలా మంది బాధితులు మంచం పట్టారు. న్యాయం చేయాలంటూ బాధితులు పోలీసుల వద్దకు వెళితే పట్టించుకోవడంలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం, పోలీసు శాఖ పట్టించుకొని న్యాయం చేయాలని బాధితులు వేడుకుంటున్నారు. ఈ ఘటన మలక్‌పేటలోని శ్రీకృపా మార్కెట్ (గంజ్)లో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శుక్రవారం మలక్‌పేట మార్కెట్‌లోని తెలంగాణ చాంబర్ ఆఫ్ అగ్రి ట్రేడర్స్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితులు దేవత అశోక్, దేవర రాజేశ్వర్, ఎస్.వేణు, శ్రీకాంత్, రాధాకృష్ణ, కట్టా మల్లేశ్, నర్సింహారావు, తెలంగాణ చాంబర్ ఆఫ్ అగ్రి ట్రేడర్స్ అధ్యక్షుడు చేగూరి వెంకటరమణ తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

నమ్మించి మోసం చేశాడు..

మలక్‌పేటలోని శ్రీకృపా మార్కెట్‌లో ఉన్న షాపు నంబర్ 117లో గత 25 ఏండ్లుగా కాలేరు శ్రీనివాస్ లక్ష్మీప్రసన్న ట్రేడింగ్ కంపెనీ, సాయిరాం ట్రేడర్స్ పేరుతో చింతపండు వ్యాపారం (కమీషన్ ఏజెంట్‌గా) చేస్తున్నాడు. మార్కెట్‌లో అతడు చింతపండు కమీషన్ ఏజెంట్‌గా పెద్ద పేరు తెచ్చుకున్నాడు. అయితే, వ్యాపార అవసరాల పేరుతో కొంతకాలంగా అతడు పలువురు వ్యాపారులు, రైతుల నుంచి రూ.లక్షల్లో, కోట్లల్లో డబ్బులు తీసుకొని, తిరిగి వాయిదాల ప్రకారం చెల్లించాడు. దీంతో కాలేరు శ్రీనివాస్‌పై చాలా మంది వ్యాపారులకు నమ్మకం కుదిరింది. దీంతో అతడు మార్కెట్‌లోని దాదాపు 150 మంది వ్యాపారులు, రైతుల వద్ద.. ఒక్కొక్కరి నుంచి రూ.10 లక్షల మొదలు రూ.5 కోట్ల వరకు డబ్బులు తీసుకున్నాడు. ఈ డబ్బుకు ష్యూరిటీగా కొందరికి ప్రామిసరి నోట్లు, మరి కొందరికి చెక్కులు కూడా ఇచ్చాడు.

తీసుకున్న డబ్బుతో ఆస్తుల కొనుగోలు..

అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కోహెడ గ్రామ పరిధిలో వజ్ర కోల్డ్ స్టోరేజ్ ప్రైవేట్ లిమిటెడ్, మాతృశ్రీ కోల్డ్ స్టోరేజ్ పేర్లతో రెండు కోల్డ్ స్టోరేజీలను ఏర్పాటు చేసి, కర్ణాటక, మహారాష్ట్రకు చెందిన 50 మంది రైతుల వద్ద వ్యాపార అవసరాల పేరుతో డబ్బులు తీసుకున్నాడు. అదేవిధంగా.. వారివద్ద నుంచి కొనుగోలు చేసిన సరుకుతో పాటు, కొనుగోలు చేయని (గిట్టుబాటు ధర లభించక అమ్ముడుపోని) సరుకును తన కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేయించుకున్నాడు. రైతుల నుంచి కొనుగోలు చేసిన సరుకుకు డబ్బులు చెల్లించకుండా, నిల్వ చేసిన సరుకును రైతులకు తెలియకుండా విక్రయించి సొమ్ము చేసుకున్నాడు. మార్కెట్‌లోని సుమారు 150 మంది వ్యాపారులు, 50 మంది రైతుల వద్ద నుంచి ఒకరికి తెలియకుండా మరొకరి వద్ద పెద్ద మొత్తంలో (రూ.కోట్లల్లో) డబ్బులు తీసుకున్నాడు. బినామీ పేర్లతో తన తోడల్లుడు ధాత్రిక వెంకటేశ్‌తో కలిసి ఆస్తులు కొనుగోలు చేశాడని, ఈ తతంగంలో ప్రధాన సూత్రధారుడు ధాత్రిక వెంకటేశ్ అని బాధితులు తెలిపారు.

మనస్తాపానికి గురైన వ్యాపారి మృతి

దాదాపు 200 మంది నుంచి సుమారు రూ.150 కోట్లు తీసుకొని, ఎవరికీ తెలియకుండా మార్కెట్‌లోని మూడంతస్తుల వ్యాపార భవనాన్ని, కోహెడలోని రెండు కోల్డ్ స్టోరేజీలను విక్రయించి బిచాణా ఎత్తేశాడు. విషయాన్ని తెలుసుకున్న పలువురు బాధితులు, రైతులు ఇంటి చిరునామా తెలుసుకొని వెళ్లి ప్రశ్నించగా.. భార్యా, పిల్లలపై ఒట్టేసి.. ఎవరి డబ్బులు వారికి ఇస్తానని నమ్మబలికాడు. ఆ తర్వాత 84 మందికి సంబంధించిన రూ.40 కోట్లకు ఐపీ పెట్టాడని, విషయాన్ని తెలుసుకున్న పలువురు వ్యాపారులు, సీనియర్ సిటిజన్లు బెంగతో మంచాన పడగా, ఓ వ్యాపారి బెంగతో చనిపోయాడని బాధితుడు కట్టా మల్లేశం కంటతడి పెడుతూ తెలిపారు.

ఫిర్యాదు స్వీకరించని పోలీసులు..

ఈ విషయమై చాదర్‌ఘాట్, సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా, పోలీసులు ఫిర్యాదు తీసుకోలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. వివాదం కోర్టులో ఉందని, సీసీఎస్‌కు వెళ్లి ఫిర్యాదు చేయాలంటూ చాదర్‌ఘాట్ పోలీసులు చెప్పినట్టు బాధితులు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం, పోలీసు శాఖ స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని, నిందితుడు కాలేరు శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకొని ఆస్తులను జప్తుచేసి తమకు న్యాయం చేయాలని బాధితులు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం శ్రీనివాస్‌కు సరూర్‌నగర్‌లో రూ.4 కోట్ల విలువజేసే ఇల్లు ఉన్నదని, మలక్‌పేట గంజ్‌లో ఓ భవనం, కోహెడలో రెండు ప్లాట్లు, పాత మలక్‌పేట డివిజన్‌లో ఇల్లు ఉన్నదని బాధితులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ చాంబర్ ఆఫ్ అగ్రి ట్రేడర్స్ అధ్యక్షుడు చేగూరి వెంకటరమణ, బాధితులు వి.సురేశ్, సి.సుధీర్, కె.శంకర్‌రావు, జితేంద్ర, ఎన్.శ్రావణ్‌కుమార్, కె.శ్రీనివాస్, ఎం.పాపారావు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకేం కాదు..

బాధితులకు 'భరోసా' ఇస్తున్న సైబరాబాద్ పోలీసులు

196 మందికి అండగా నిలిచిన మేడ్చల్ భరోసా సెంటర్

120 మందికి రూ.43 లక్షల పరిహారం అందేలా చర్యలు

ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన కర్ణం

సిటీబ్యూరో, జూలై 26 (నమస్తే తెలంగాణ): లైంగికదాడి, అఘాయిత్యాలకు గురైన మహిళలు, బాలికలకు మేమున్నాం.. అంటూ బరోసా కల్పిస్తున్నారు సైబరాబాద్ పోలీసులు. పోక్సో, లైంగికదాడి కేసుల్లో బాధితులకు అన్ని విధాలా సహాయ, సహకారాలు అందించి, వారికి తగిన న్యాయం జరిగేలా చూడటమే కాకుండా సామాజిక భద్రత కల్పించే లక్ష్యంతో సైబరాబాద్ పరిధిలోని మేడ్చల్‌లో భరోసా సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సెంటర్ ప్రారంభించి రెండేండ్లు పూర్తయిన సందర్భంగా శుక్రవారం నిర్వహించిన వార్షికోత్సవానికి ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ విభాగం డీసీపీ సృజన కర్ణం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. పోక్సో, లైంగికదాడి బాధితులు న్యాయపరంగా, సామాజికంగా ఇబ్బందులకు గురికాకుండా ప్రభుత్వం భరోసా సెంటర్లను ఏర్పాటు చేసిందన్నారు. వీటి ద్వారా బాధిత మహిళలు, బాలికలకు తగిన న్యాయంతో పాటు పరిహారాన్ని కూడా అందించే బాధ్యతను భరోసా సెంటర్ నిర్వహిస్తున్నదన్నారు. 2022 నుంచి ఇప్పటి వరకు ఈ భరోసా సెంటర్ ద్వారా 196 మందికి అండగా నిలిచి, న్యాయ పరంగాను, వైద్యపరంగా, విద్యా, ఉద్యోగాల కల్పన పరంగాను కావాల్సిన పూర్తి సహాయ సహకారాలు అందించామన్నారు. ఇందులో 143 మంది పోక్సో బాధితులు ఉండగా, 33 మంది లైంగికదాడి బాధితులు, ఇతర కేసులకు సంబంధించి మరో 20 మంది బాధితులు ఉన్నట్లు డీసీపీ వివరించారు. అంతేకాకుండా.. 120 మంది బాధితులకు రూ.43 లక్షల పరిహారం, 10 మంది బాధితులకు విక్టిమ్ అసిస్టెంట్ ఫండ్ కింద రూ.1.70లక్షల ఆర్థిక సహాయాన్ని ఇప్పించడం జరిగిందన్నారు. 116 హోమ్ విజిట్స్, 45 అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, 10 మంది బాధితులను షెల్టర్ హోమ్‌లకు తరలించగా.. 8 మంది బాలికలను పాఠశాలల్లో చేర్పించినట్లు వివరించారు. బాధిత మహిళలు, బాలికలకు చట్టపరంగా అందాల్సిన న్యాయం, ఆరోగ్యపరంగా అవసరమైన వైద్యం, సామాజిక భద్రత కల్పించేందుకు ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ పరిధిలో పని చేస్తున్న భరోసా సెంటర్ అన్ని విధాలా కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా డీసీపీ పలువురు బాధిత చిన్నారులను పలుకరించి తాము న్నామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏహెచ్‌టీయూ ఇన్‌స్పెక్టర్ జేమ్స్‌బాబు, భరోసా సెంటర్ కో ఆర్డినేటర్ కళ్యాణితో పాటు భరోసా బృందం సభ్యులు పాల్గొన్నారు.

దొంగతనానికి వచ్చి.. రూ.20 పెట్టి పోయిండు

సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో

బడంగ్‌పేట, జూలై 26: మహేశ్వరం మండల కేంద్రంలో ఉన్న ఓ హోటల్‌లో దొంగతనం చేసేందుకు వచ్చిన ఓ దొంగకు ఒక్కపైసా కూడా దొరకలేదు. తినేందుకు తిండి కూడా దొరకలేదు. ఒక్కపైసా కూడా దొరకలేదంటూ.. సీసీ కెమెరా ముందు సైగలు చేశాడు. ఆ తర్వాత ఫ్రిడ్జిలో ఉన్న వాటర్ బాటిల్ తీసుకొని.. ఆ బాటిల్ ఖరీదు రూ.20 టేబుల్‌పై పెట్టి వెళ్లిపోయాడు. ఈ దృశ్యం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఇలాంటి దొంగలు కూడా ఉంటారా..! అని ప్రజలు చర్చించుకుంటున్నారు. వివరాలిలా ఉన్నాయి.. హోటల్‌లో దొంగతనం చేసేందుకు వచ్చిన ఓ వ్యక్తి తన వద్దనున్న ఇనుప రాడ్‌తో తాళాలు పగులగొట్టి హోటల్‌లోకి ప్రవేశించాడు. దాదాపు మూడు గంటల పాటు హోటలంతా తిరిగాడు. అతడికి ఏమీ దొరకలేదు. అతడికి సీసీ కెమెరాలు కనిపించాయి. చేతులకు గ్లౌజ్‌లు వేసుకొని, ముఖం కనిపించకుండా మాస్క్ ధరించాడు. హోటల్‌లో ఒక్క రూపాయి కూడా దొరకలేదంటూ సీసీ కెమెరా ముందు సైగలు చేశాడు. చివరకు ఫ్రిడ్జి వద్దకు వెళ్లి.. వాటర్ బాటిల్ తీసుకున్నాడు. అటు ఇటు తిరిగాడు. ఏమీ లేవన్నట్టూ చేతులు ఊపుతూ తన పర్సులోంచి రూ.20 తీసి టేబుల్‌పై పెట్టి వెళ్లిపోయాడు. సీసీ కెమెరాకు చిక్కిన ఈ వీడియో దృశ్యం ఇప్పుడు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.

కళాశాల విద్యార్థుల మధ్య ఘర్షణ

నలుగురికి గాయాలు

బేగంపేట, జూలై 26: సికింద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్ కళాశాల ఫ్రెషర్స్ డే ఫంక్షన్ నిర్వహిస్తుండగా.. విద్యార్థుల మధ్య ఘర్షణ జరిగింది. ఒకరిపై మరొకరు దాడులు చేసుకున్నారు. ఈ ఘటనలో పలువురు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. బేగంపేట పోలీసుల కథనం ప్రకారం.. సికింద్రాబాద్ ఎస్‌డీ రోడ్డులోని జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులంతా గురువారం రాత్రి బేగంపేట రసూల్‌పురలోని క్లాసిక్ గార్డెన్స్‌లో ఫ్రెషర్స్‌డే వేడుక నిర్వహించారు. స్టేజీపై డ్యాన్సులు చేస్తున్న క్రమంలో సీనియర్స్, జూనియర్స్ మధ్య గొడవ జరిగింది. అనంతరం గార్డెన్స్ బయటకు వచ్చిన విద్యార్థులు దాడి చేసుకున్నారు. ఈ ఘటనలో గాయపడిన నలుగురు విద్యార్థులను చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. దాడి చేసిన నలుగురు విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

యువతిపై లైంగికదాడి.. సినీ నటుడిపై కేసు

బేగంపేట, జూలై 26: పెండ్లి చేసుకుంటానని ఓ యువతిని నమ్మించి, పలుమార్లు లైంగికదాడికి పాల్పడిన ఓ సినీ నటుడిపై బేగంపేట పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. బేగంపేట శ్యాంలాల్ బిల్డింగ్ ప్రాంతానికి చెందిన యువతి(34)తో బ్రాహ్మణవాడిలో నివసించే అమన్‌సింగ్ (27)కు వ్యాయామశాలలో పరిచయం ఏర్పడి, ప్రేమగా మారింది. ఈ క్రమంలో 2023, అక్టోబర్‌లో అమన్‌సింగ్ ఆ యువతిని తన ఫ్లాట్‌కు తీసుకువెళ్లాడు. పెండ్లి చేసుకుంటానని నమ్మించి లైంగికదాడికి పాల్పడ్డాడు. ఆ తర్వాత పలుమార్లు శారీరకంగా కలిశారు. తనకు డబ్బులు అవసరం ఉన్నాయని చెప్పి.. యువతి వద్ద నుంచి రూ.15 లక్షల వరకు తీసుకున్నాడు. ఆ తర్వాత తప్పించుకొని తిరుగుతున్నాడు. పెండ్లి చేసుకోమని బాధిత యువతి కోరగా.. తన వద్ద వీడియోలు, ఫొటోలు ఉన్నాయని.. సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానని బెదిరించాడు. దీంతో బాధిత యువతి బేగంపేట పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

యువతిపై అఘాయిత్యానికి యత్నం

సిటీబ్యూరో, జూలై 26 (నమస్తే తెలంగాణ): నగరంలో ఓ యువతిపై గుర్తు తెలియని వ్యక్తి అఘాయిత్యానికి యత్నించాడు. బాధితురాలు తక్షణమే స్పందించడంతో దుండగుడు అక్కడి నుంచి పరారయ్యాడు. అతడిని పట్టుకునేందుకు ఆమె కుటుంబ సభ్యులు, స్థానికులు వెంబడించగా.. ద్విచక్ర వాహనంపై పారిపోయాడు. ఈ దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డయ్యాయి. అవి సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఈ విషయం తీవ్ర చర్చకు దారి తీసింది. మొఘల్‌పురలోని సుల్తాన్‌షాహీ ప్రాంతంలో గురువారం ఇంటి బయట బట్టలు ఆరేస్తున్న యువతి వద్దకు ఓ గుర్తు తెలియని యువకుడు వచ్చి.. ఆమె నోరు మూసేందుకు ప్రయత్నించాడు. ఇంతలోనే ఆమె గట్టిగా అరవడంతో అతడు అక్కడి నుంచి పరారయ్యాడు. ఇలాంటి ఘటనలు ఓల్డ్ సిటీలో ఇటీవల రెండు మూడు జరిగాయంటూ స్థానికులు వాపోతున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని, సీసీ ఫుటేజీ ఆధారంగా యువకుడిని పట్టుకునేందుకు గాలిస్తున్నారు.

విచారణ జరుపుతున్న పోలీసులు

వేసిన తాళం వేసినట్టే...

నిజాంపేట జర్నలిస్ట్స్ కాలనీలో పట్టపగలే ఇంట్లో చోరీ

రూ.1.60లక్షల నగదు, 20 తులాల బంగారు ఆభరణాలు అపహరణ

దుండిగల్, జూలై 26: ఇంటికి వేసిన తాళం వేసినట్లే ఉంది. కాని, బీరువాలో దాచిన 20 తులాల బంగారు ఆభరణాలు, రూ.1లక్షా 60వేల నగదు మాయమైంది. ఈ ఘటన బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకున్నది. బాధితులు, పోలీసుల కథనం ప్రకారం.. నిజాంపేట జర్నలిస్ట్స్ కాలనీలో నివాసముంటున్న గుంటూరు వెంకట్రావ్, రాజ్యలక్ష్మి దంపతులు. వీరికి ఇద్దరు పిల్లలు. వెంకట్రావ్ భవన నిర్మాణ కాంట్రాక్టర్. శుక్రవారం ఉదయం రోజు మాదిరిగానే వెంకట్రావ్ పనులకు వెళ్లగా.. 11.30 గంటల సమయంలో రాజ్యలక్ష్మి సమీపంలోనే ఉంటున్న తన సోదరి పని చేస్తున్న షాపు వద్దకు వెళ్లి, అక్కడే ఉన్నది. మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో భోజనం చేసేందుకు ఇంటికి వచ్చారు. భోజనం అనంతరం గదిలోకి వెళ్లి చూడగా.. బట్టల కింద దాచిన రూ.600 కనిపించలేదు. దీంతో బీరువాలో ఉన్న డబ్బులు తీసుకునేందుకు చూడగా.. నగదు కనిపించలేదు. అనుమానంతో బంగారు ఆభరణాలను చూడగా.. నగలు కూడా కనిపించలేదు. మొత్తం రూ.1.60 లక్షల నగదుతో పాటు సుమారు 20 తులాల బంగారు నగలు కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనా స్థలాన్ని క్లూస్ టీం, పోలీసులు సందర్శించి ఆధారాలు సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. వేసిన తాళాలు వేసినట్టే ఉండగా.. నగదు, నగలు మాయం కావడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆరు నెలల కిందట కూడా ఇదే ఇంట్లో సుమారు 10 తులాల బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు బాధితులు పేర్కొన్నారు.